కార్యకర్తకు ఆపదొస్తే అర్ధరాత్రైనా వస్తా

- మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి
- ఘనంగా మాజీ ఎమ్మెల్యే చిట్టెం జన్మదిన వేడుకలు
- వేలాదిగా తరలివచ్చిన భారత రాష్ట్రసమితి కార్యకర్తలు

గజమాలతో మాజీ ఎమ్మెల్యే చిట్టెంను సన్మానిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

మక్తల్, జనవరి 30: నియోజకవర్గంలోని భారత రాష్ట్ర సమితి కార్యకర్తకు ఆప దొస్తే అర్ధరాత్రి అయినా సరే కార్యకర్త ముందుండి సమస్యను పరిష్కరించేందుకు వెనకాడనని మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి అన్నారు. గురువారం మక్తల్ మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను మక్తల్ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. వేలాదిమంది కార్యకర్తలు మధ్య కనులపండుగగా జరిగాయి. ఉదయం 9గంటలకు మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి మక్తల్ పడమటి ఆంజ నేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు అరవిందచారి మాజీ ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే నివాసంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో చేపట్టిన వేడుకల్లో పాల్గొని వేలాదిమంది కార్యకర్తల నడుమ కేక్‌కట్ చేశారు.

ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ సత్తా ఏంటో చూపించే విధంగా కార్యకర్తలు సంసిద్ధులు కావాలని పేర్కొన్నారు. చిట్టెం రామ్మో హన్‌రెడ్డి కంఠంలో చివరి శ్వాస ఉన్నంత వరకు మక్తల్ నియోజకవర్గ ప్రజలే తన కుటుంబ సభ్యులుగా భావించి నియోజకవర్గంలోనే తుదిశ్వాస వదులు తాను తప్పా.. నియోజకవర్గాన్ని వదిలి ఎక్కడి కైనని పేర్కొన్నారు. అనంతరం అను గొరిగె మాజీ సర్పంచ్ గోవర్ధన్‌రెడ్డి భారీ గజమాలతో మాజీ ఎమ్మెల్యేను సత్కరించారు. అనంతరం నియోజకవర్గంలోని బీఆర్ఎస్ నాయకులు శాలువా పూలమాలతో సన్మానించారు.

రహదారి నిబంధనలు పాటించాలి

బైక్‌ర్యాలీని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి

- ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి

బాలానగర్, జనవరి 30: రహదారిపై ప్రయా ణించే ప్రతి ఒక్కరూ నిబంధనలను విధిగా పాటించాలని ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి అన్నారు. రహదారి భద్రతా మాసోత్సవాల ముగింపు నేప థ్యంలో గురువారం జాతీయ రహదారిపై బాలానగర్ మండలం పెద్దాయపల్లి నుంచి రంగారెడ్డిగూడ వరకు నిర్వహించిన ద్విచక్ర వాహనాల ర్యాలీని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. ద్విచక్ర వాహనంపై వెళ్లేటప్పుడు హెల్మెట్ పెట్టుకోవాలని, త్రిబుల్ రైడింగ్ చేయరాదని, మద్యం తాగి వాహనాన్ని నడిపించరాదని సూచించారు. మైనర్లు వాహనాలు ఇవ్వరాదన్నారు. ర్యాలీలో జడ్చర్ల రూరల్ సీఐ నాగార్జున గౌడ్ బాలానగర్ ఎస్సై తిరుపాజీ, రాజా పుల్ ఎస్సై రవి, బాలానగర్, రాజా పుల్ మండలాల యువకులు పాల్గొన్నారు.

'కార్మికులకు సన్మానాలు కాదు కడుపు నింపండి'

మక్తల్, జనవరి 30: ప్రస్తుతం కార్మికులకు పాలకులు సన్మానాలు చేయడం మానేసి కార్మిక కుటుంబాలకు కనీస వేతనాలు అందించకుండా పాలకులు శాలువాతో సన్మానించి చేతులు దులుపుకొంటున్నారని ఎద్దేవా చేశారు. పెండింగ్ వేతనాలు, పుర కార్మికులను శాశ్వత ఉద్యోగులుగా గుర్తించే అంశాలను వెంటనే పరిష్కరించి కార్మికులకు న్యాయం చేయాలని మున్సిపల్ మేనేజర్ ఖాదర్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ కార్మికులు గంగన్న, ఆశన్న, రవి, బాలు, కృష్ణయ్య, మహేశ్వరమ్మ, శంకరమ్మ, సుజాత, మల్లేశ్, మారుతి, జగ్గలి బాబు, ఆంజ నేయులు పాల్గొన్నారు.

విద్యార్థులకు బీఆర్ఎస్ శ్రేణుల పరామర్శ

విద్యార్థులతో మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు

ధన్వాడ, జనవరి 30 : మండలకేంద్రంలో బుధవారం బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులకు ఫుడ్‌పాయిజన్ కావడంతో గురువారం బీఆర్ఎస్ నాయకులు బాలుర ఉన్నత పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థుల ఆరోగ్యపరిస్థితి అడిగి తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థులు మాట్లాడుతూ.. ఉడకని అన్నం తినడంవల్ల ఫుడ్ పాయిజన్ అయినట్లు నాయకులకు తెలిపారు. మరోసారి ఇలా కాకుండా చూసుకోవాలని బీఆర్ఎస్ నాయకులు అధికారులను హెచ్చరించారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు వెంక టిరెడ్డి, సునీల్‌రెడ్డి, చంద్ర శేఖర్, గౌనిశ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు. కాగా బీజేపీ, ఏబీవీపీ ఆధ్వర్యంలో విద్యార్థులతో ధర్నా, రాస్తా రోకో నిర్వహించారు.

ప్రమాదాల నియంత్రణకు చర్యలు



పెద్దాయపల్లి స్టేజీవద్ద పరిశీలిస్తున్న అధికారులు

బాలానగర్, జనవరి 30: 44వ జాతీయ రహదారిపై బాలానగర్ మండల కేంద్రంలో ఎలాంటి ప్రమాదాలు జరుగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఎన్ హెచ్ఐ సైట్ ఇంజినీర్ బాబుమిశ్రా సంబంధిత అధికారులకు సూచించారు. మండల కేంద్రంలో పైవంతెన నిర్మాణం పనులు జరుగుతున్న ప్రాంతాన్ని, అలాగే జాతీయ రహదారిపై తరచూ ప్రమాదాలు చోటుచేసుకుంటున్న పెద్దాయపల్లి, కేతిరెడ్డిపల్లి ప్రాంతాలను గురువారం ఎన్ హెచ్ఐ అధికారులు జడ్చర్ల రూరల్ సీఐ నాగార్జున గౌడ్‌తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా సైట్ ఇంజనీర్ మిశ్రా మాట్లాడుతూ సర్వీసు రోడ్లపై ఎలాంటి అడ్డంకులు లేకుండా చూడాలని, ఏదైనా ప్రమాదాలు సంభవించి ట్రాఫిక్ నిలిచిపోతే అప్పటికప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలను స్థానిక పోలీసులతో కలిసి క్లియర్ చేయాలని గుత్తేదారుకు సూచించారు. అలాగే రహదారిపై ఏర్పాటు చేసే వివిధ సూచికలను ఎక్కడెక్కడ ఏర్పాటు చేయాలనే అంశంపై సీఐ నాగార్జున గౌడ్‌తో చర్చించారు. రాయికల్ టోల్‌ప్లాజా ప్రాజెక్టు మేనేజర్ ఇబ్రాహీం, సైట్ మేనేజర్ కిరణ్, ఎస్సైలు తిరుపాజీ, రవి తదితరులు పాల్గొన్నారు.

ప్రజలను వంచిస్తున్న సీఎం రేవం తోడ్డి

- కాంగ్రెస్ 420 హామీలు అమలు చేయాలి
- బీఆర్ఎస్ ఆధ్వర్యంలో పాలమూరు, నారాయణపేట జిల్లాల్లో మహాత్మాగాంధీ విగ్రహాలకు వినతులు

నారాయ ణపేట, జనవరి 30 : మోసపూరిత వాగ్దానాలతో సీఎం రేవం తోడ్డి ప్రతినిత్యం ప్రజలను వంచిస్తున్నారని బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు విజయ్‌సాగర్, మాజీ కౌన్సిలర్ గురులింగప్ప అన్నారు. మహాత్మాగాంధీ వర్ధంతి సందర్భంగా గురువారం పట్ట ణంలోని గాంధీజీ విగ్రహానికి బీఆర్ఎస్ శ్రేణులు పూలమాలవేసి నివా ళు ర్పించారు. అబద్ధపు హామీలతో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి నేటితో 420 రోజులు పూర్తయిన సందర్భంగా గాంధీ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో పట్టణ, మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మోసపూరిత హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్

ఊట్కూర్, జనవరి 30: మోసపూరిత హామీలతో గద్దె నెక్కిన కాంగ్రెస్ పార్టీకి కాలం చెల్లిందని, తగిన సమయంలో ఆ పార్టీకి బుద్ధి చెప్పేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని మాజీ జెడ్పీటీసీ అరవిం డ్‌కుమార్, విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షుడు శివారెడ్డి అన్నారు. గురువారం రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు కాంగ్రెస్ 420 హామీలకు నిరసనగా మండలకేంద్రంలో బీఆర్ఎస్ నాయకులు మహాత్మా గాంధీ విగ్రహానికి వినతిపత్రం అంద జేశారు. ఇచ్చిన హామీలను కాంగ్రెస్ పార్టీ ఇప్పటికైనా అమలు చేయాలని హెచ్చరించారు. కార్యక్రమంలో యువజన విభాగం మండలాధ్య క్షుడు ఆనం డ్డి, మోనప్ప, తరుణ్, ఒబేదుర్ రహిమాన్, ఖాలిక్ పాల్గొన్నారు.

మహ్మదాబాద్, గండీడ్ మండలంలో..

మహ్మదా బాద్/గండీడ్, జనవరి 30: హామీల పేరుతో ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పాలని గురువారం మహ్మదా బాద్, గండీడ్ మండల కేంద్రాల్లో ఉమ్మడి మండల బీఆర్ఎస్ ఆధ్వర్యంలో మహాత్ముడి విగ్రహాలకు వినతి పత్రాలు అందించారు. ఈ సందర్భంగా రెండు మండలాల బీఆర్ఎస్ మండలాధ్య క్షులు పెంట్యానాయక్, బిక్షపతి మాట్లా డారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ శ్రీనివాస్‌రెడ్డి, మాజీ సర్పంచులు రాజేశ్వర్, రఘు, కిరణ్‌కుమార్‌రెడ్డి, నాయకులు రాంచంద్రారెడ్డి, అశో కోడ్డి, సుధాకర్, రాజు, రాజుగౌడ్, రాంరెడ్డి, లక్ష్మయ్య, మైనారిటీ సెల్ ఉమ్మడి మండలాధ్యక్షుడు మక్బూల్, సాయిరెడ్డి, రాములు, వెంకట్రా ములు, శంకర్, నర్సిహులు తదితరులు పాల్గొన్నారు.

మహాత్ముడి విగ్రహాలకు వినతులు

భూత్పూర్, జనవరి 30: ఎన్నికల సమయంలో కాంగ్రెస పార్టీ ప్రజలకు ఇచ్చిన 420హా మీలను నెరవేర్చాలంటూ గురువారం బీఆర్ఎస్ ఆధ్వర్యంలో మహాత్మాగాంధీ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సింగిల్ విండో చైర్మన్ కదిరె శో కోడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 420రో జులు గడుస్తుంది. కాని ఇప్పటి వరకు ఎన్నికల సమయంలో ప్రజలకిచ్చిన 420హా మీలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు. సాధ్యం కాని హామీలిచ్చి రేవం తోడ్డి అధికారంలోకి వచ్చారన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్య క్షుడు నారాయణగౌడ్, మండల ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్‌రెడ్డి, పట్ట ణాధ్యక్షుడు సురేశ్‌గౌడ్, మాజీ సర్పంచులు నర్సింహాగౌడ్, సత్యనారాయణ, నాగన్న, మాజీ కౌన్సిలర్లు రామకృష్ణ, ఎస్టీ సెల్ మండలాధ్యక్షుడు శంకర్‌నాయక్, బీఆర్ఎస్ నాయకులు రామురాథోడ్, రాజారెడ్డి, కృష్ణ, షాకీర్, శ్రీశైలం, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

హామీల అమలులో కాంగ్రెస్ విఫలం

మరికల్, జనవరి 30 : హామీలను అమలు చేయ్యడంలో కాంగ్రెస్ పూర్తిగా విఫల మైందని మాజీ జెడ్పీ చైర్‌పర్సన్ గౌని సురేఖారెడ్డి విమర్శించారు. గురువారం మండలకేంద్రంలో పోలీస్‌స్టేషన్ అవరణలో ఉన్న గాంధీ విగ్రహానికి బీఆర్ఎస్ నాయకులు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ప్రజలకు ఇచ్చిన హామీలు ఏ ఒక్కటికూడా పూర్తిస్థాయిలో అమలు చేయ్య తోన్నారు. కార్యక్రమంలో తిరుపతయ్య, కృష్ణారెడ్డి, రవికుమార్, బసంత్, శ్రీనివాసులు, హనికారెడ్డి, రామస్వామి, చంద్రశేఖర్, రాజారెడ్డి, ప్రకాశ్, విష్ణుకాంత్‌రెడ్డి, బాలకృష్ణ, నర్సిములు, రవి గౌడ్, రాజేందర్‌గౌడ్, సత్యారెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, కమల్, హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

420 హామీలు 420 రోజులు

దామర గ్ధి, జనవరి 30 : మండల కేంద్రంలో అంబేద్కర్ కూడలిలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు సుభాష్ అధ్వర్యంలో గాంధీ చిత్రప టానికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ఎన్నికల్లో ఇచ్చిన 420 హామీలు 420 రోజులు దాటినా అమలు కాలేదని మాజీ ఎమ్మెల్యే ఎస్ఆర్‌రెడ్డి ఆదేశాల మేరకు గాంధి చిత్రప టానికి వినతిపత్రం అందజేశామన్నారు. కార్యక్రమంలో పార్టీ కార్యదర్శి చంద్రకాంత్, భీమయ్య గౌడ్, వెంకట్‌రెడ్డి, దామోదర్‌రెడ్డి, మాజీ ఎంపీపీ బక్కనర్సప్ప తదితరులు పాల్గొన్నారు.

హామీలను వెంటనే అమలు చేయాలి

ధన్వాడ, జనవరి 30 : కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని గురువారం మండలకేంద్రంలో గాంధీ చిత్రప టానికి బీఆర్ఎస్ నాయకులు వినతిపత్రాన్ని అంద జేశారు. ఈ సందర్భంగా మండలపార్టీ అధ్యక్షుడు వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ.. 420 రోజులైన 420 హామీలను మరిచిపో యిందని విమర్శించారు. కార్యక్రమంలో చంద్రశేఖర్, నారాయణరెడ్డి, హోన్యానాయక్, మల్లప్ప, గండి బాలరాజ్, మల్లే శౌడ్, శివారెడ్డి, శ్రీనివాస్ గౌడ్, శ్రీనివాసులు, సునీల్‌రెడ్డి, వెంకటయ్య, లక్ష్మారెడ్డి, శాంతకుమార్, వెంకట స్వామి, ఇర్ఫాన్, వీరాంజ నేయులు, వెంక ట్ రాములు తదితరులు పాల్గొన్నారు.

భూత్పూర్‌లో మహాత్ముడి విగ్రహానికి వినతిపత్రం ఇస్తున్న బీఆర్ఎస్ నాయకులు

పేటలో గాంధీజీ విగ్రహానికి వినతిని అందజేస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు

జడ్చర్లలో వినతిపత్ర అందజేస్తు బీఆర్ఎస్ నాయకులు

ఊట్కూర్ మండల కేంద్రంలో..

ధన్వాడలో గాంధీ చిత్రపటానికి వినతిపత్రం అందజేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

దామరగిద్దలో మహాత్ముడి చిత్రపటానికి వినతి ఇస్తున్న నాయకులు

మరికల్‌లో గాంధీ విగ్రహానికి వినతిపత్రం అందజేస్తున్న గులాబీ దశం

మహ్మదాబాద్‌లో వినతి పత్రం అందజేస్తున్న బీఆర్ఎస్ నేతలు

ఇసుక అక్రమ రవాణా నియంత్రణకు చర్యలు

కలెక్టర్ విజయేందిరబోయి

మహబూ బ్‌నగర్ కలెక్టరేట్, జనవరి 30: ఇసుక అక్రమ రవాణా నియంత్రణకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ విజయేందిరబోయి సూచించారు. గురువారం కలెక్ట రేట్‌లో తాసీల్దార్లు, డీటీలు, సంబం ధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఫిల్టర్ ఇసుక తయారీ చేసే వారిపై కఠిన చర్యలు తీసు కోవాలని రెవెన్యూ, పోలీసు అధికారులను ఆదేశించారు. అనంతరం రేషన్‌కార్డుల జారీపై సమావేశం నిర్వహించారు. అర్హులైన వారి జాబితా తయారు చేయాలన్నారు. కార్డుల్లో కుటుంబ సభ్యుల పేర్లు చేర్పులు, మార్పులు పరిశీలించి మీసేవ ద్వారా పంపించాలన్నారు. శిశు మర ణాల రేటు తగ్గించేందుకు కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. గురువారం కలెక్ట రేట్‌లో వైద్యా రోగ్యశాఖ అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. అమరవీరుల దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం కలెక్టరేట్‌లో నివాళులర్పించారు. అమరు తైవారి స్మృత్యర్థం 2 నిమిషాలు మౌనం పాటించి శ్రద్ధాంజలి ఘటించారు.

పక్కాగా ఇంటర్ ప్రాక్టికల్స్

ఫిబ్రవరి 3 నుంచి 22వ తేదీ వరకు నిర్వహించనున్న ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షలు ప్రశాంతంగా, పకడ్బందీగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ శివేంద్రప్రతాప్ ఆదేశించారు. ప్రాక్టికల్స్ నిర్వహణపై సంబం ధిత అధికారులతో సమీక్షించారు. జిల్లాలో ప్రాక్టికల్ పరీక్షలకు 36 కేంద్రాలు, ఒకేషనల్‌కు 13 కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

పాలిటెక్నిక్ కళాశాలలో అవగాహన

జిల్లా పోలీసుశాఖ, టీజీఎన్‌ఏబీ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాలి టెక్నిక్ కళాశాలలో మాదక ద్రవ్యాల నిర్మూలన,ట్రాఫిక్ నిబంధనలు, సైబర్ నేరాలు, మోసాలు, బాలికల రక్షణ (షీ టీం)పై ఎస్పీ డి.జానకి నేతృత్వంలో అవగా హన కార్యక్రమం నిర్వహించారు.

అధికారులతో సమీక్షిస్తున్న కలెక్టర్ విజయేందిరబోయి

ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షుడిగా ప్రభాకర్

మహబూ బ్‌నగర్ అర్బన్, జనవరి 30 : తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్య క్షుడిగా మెట్టుకాడి ప్రభాకర్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ మేరకు ముదిరాజ్ మహాసభ అధ్య క్షుడు, శాసన మండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాశ్ ముదిరాజ్ చేతుల మీదుగా గురువారం నియామక పత్రం అందుకున్నారు. మెట్టుకాడి ప్రభాకర్‌ను ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షుడిగా నియ మించడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పెద్ద విజయ్‌కుమార్‌తోపాటు ముదిరాజ్ మహాసభ జిల్లా నాయకులు పాల్గొన్నారు.

15ఎంపీటీసీ స్థానాలతో ముసాయిదా

నవాబ్‌పేట, జనవరి 30: మండలంలో 15 ఎంపీటీసీ స్థానాలతో ముసాయిదా జాబితా విడుదల చేసినట్లు ఎంపీడీవో జయరామ్‌నాయక్ తెలిపారు. గతంలో నవాబ్‌పేట మండలంలో 19 ఎంపీటీసీ స్థానాలు ఉండేవని, చౌడా పుల్ కొత్త మండలం ఏర్పాటైన తర్వాత 4 ఎంపీటీసీ స్థానాలు చౌడాపూర్‌లో కలిసినట్లు వివరించారు. 15 ఎంపీటీసీ స్థానాలతో కూడిన ముసా యిదా జాబితా, భౌగో ళిక స్వరూపం చూపే పటాన్ని ఆయా జీపీల తో పాటు మండల పరిషత్ కార్యాలయ నోటీస్ బోర్డుపై ప్రచురించినట్లు తెలిపారు. ఎంపీటీసీ స్థానాలపై ఎవరికైనా అభ్యంతరాలు ఉంటే మండల పరిషత్ కార్యాలయంలో తెలియ జేయాలని కోరారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది ఉన్నారు.

వేరుశనగకు మద్దతు ధర కల్పించాలి

నవా బ్‌పేట, జనవరి 30: వ్యవసాయ మార్కెట్ యార్డుకు వేరు శగ తీసు కొచ్చే రైతులకు మద్దతు బాటు ధర కల్పించాలని మార్కెట్ చైర్మన్ హరలింగం వ్యాపారులకు సూచించారు. మండల కేంద్రంలోని మార్కెట్ యార్డులోని తన కార్యాలయంలో గురువారం వ్యాపారులు, కమిషన్ ఏజెంట్లు, హమాలీలు, దడువా యిలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్కెట్‌లో పల్లి రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలన్నారు. నవా బ్‌పేట యార్డులో గురువారం వేరు శగ క్వింటాకు రూ.5,800ధర పలకడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ తుల సీమ్‌నాయక్, మార్కెట్ కార్యదర్శి రమేశ్‌కుమార్, వ్యాపారులు, డైరెక్టర్లు పాల్గొన్నారు.

జీపీ నిధుల లెక్క చెప్పండి..?

మూసా పేట, జనవరి 30: మండలంలోని పోల్కంపల్లి జీపీకి ఇసుక, కంకర ద్వారా వచ్చిన నిధుల లెక్క చెప్పాలని మాజీ జెడ్పీటీసీ రామన్‌గౌడ్ పంచాయతీ కార్యదర్శి నాగేందర్‌గౌడ్‌ను ప్రశ్నించారు. గురువారం ఆయన తోపాటు కొంత మంది గ్రామస్తులు జీపీ కార్యాల యానికి వెళ్లారు. 6,7ఏండ్లుగా తెలంగాణ ప్రభుత్వం అమలు చేసిన ఇసుక పాలసీ ద్వారా పంచాయతీకి సీనరీజ్ చార్జీలు ఎంత వచ్చాయి.. ఎంత ఖర్చు చేశారు, నిల్వ ఎంత ఉందని, అదేవిధంగా గ్రామంలో ఉన్న క్రషర్ మిషన్ యజమాని కట్టిన రూ.కోటి ఏడు లక్షల ఐదువేలకు సంబం ధించిన మైనింగ్ శాఖకు కట్టిన వాటితో జీపీకి రావాల్సిన రూ.30ల క్షలు ఏం చేశారని ప్రశ్నించారు. అందుకు పంచాయతీ కార్యదర్శి మాట్లాడుతూ.. నేను ఇక్కడికి వచ్చి కొంత కాలమే అయ్యిందని, పూర్తి వివరాలను రికార్డులు పరిశీలించి చెప్తానని చెప్పారు. అందుకు రాతపూర్వకంగా దర ఖాస్తు అందజేస్తూ పూర్తి వివరాలను లిఖిత పూర్వకంగా ఇవ్వడం తోపాటు గ్రామంలో అందరికీ తెలియజేయాలని మాజీ జెడ్పీటీసీ సూచించారు. కార్య క్రమంలో రవికాంత్‌రెడ్డి, శ్రీకాంత్, నర్సిం హులు, శ్రీనివాస్‌రెడ్డి, జైపాల్‌రెడ్డి, చిన్నా రెడ్డి, వెంకటయ్య, మహేందర్, సురేందర్ ఉన్నారు.

బకాయి వేతనాలు వెంటనే ఇవ్వాలి

దామర గ్ధి, జనవరి 30 : జీతాలు వెంటనే చెల్లించాలని ఉపా ధ్యాయ ఉద్యోగులు గురువారం తాసీల్దార్ దయాకర్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. మూడు నెలలుగా జీతాలు రావడం లేదన్నారు. ఆత్మీయ భోసా పథకం కోసం సెల వులకు వెళ్లకుండా కార్యక్రమాన్ని విజయవంతం చేశామన్నారు. ఇప్పటికైనా సీఎం న్యాయం చేయాలన్నారు.

టీడీసీఏ టోర్నీలో రన్నరప్ పాలమూరు

మహబూ బ్‌నగర్ అర్బన్, జనవరి 30: టీడీసీఏ అండర్ - 17 టీ- 20 క్రికెట్ టోర్నీ ఉమ్మడి పాలమూరు జట్టు రన్నరప్‌గా నిలిచింది. గురువారం హైదరా బాద్ దోమల గూడ గ్రౌండ్‌లో ఫైనల్ మ్యాచ్ టీడీసీఏ లెవెన్ జట్టుతో 13 పరుగుల తేడాతో పాలమూరు జట్టుపై విజయం సాధించింది. మొదట బ్యాటింగ్ చేసిన టీడీసీఏ జట్టు నిర్ణీత 20ఓ వర్లలో నాలుగు వికెట్లు కోల్పోయి 182 పరుగులు చేసింది. జిల్లా బౌలర్ రవితేజ 30 పరుగులు ఇచ్చి 2 వికెట్లు తీశాడు. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన పాలమూరు జట్టు 19.3 ఓవర్లలో 169 పరుగులు చేసి ఆలౌ తైంది. జట్టులో సంజు 41, వీరేందర్ 27 పరుగులు చేశారు. టోర్నీలో జిల్లా క్రీడాకారులు రవితేజ, వీరేందర్ అల్ రౌండర్, బెస్ట్ కీపర్‌గా నిలిచారు. జిల్లా జట్టు రన్నరప్‌గా నిలవడంపై టీడీసీఏ అధ్యక్షుడు అల్లీ పుల్ వెంకటేశ్వర్‌రెడ్డి, కన్వీనర్ నవీన్‌కుమార్, మేనేజర్ శ్రీనివాస్‌రెడ్డి, కోచ్ నవాజ్‌షా, రియాజ్, సత్యానారాయ ణలకు అభినందించారు.

రన్నరప్ ట్రోఫీని అందుకుంటున్న ఉమ్మడి జిల్లా క్రీడాకారులు

నేడు కౌకుంట్ల ఎంపీడీవో కార్యాలయం ప్రారంభం

దేవరకద్ర రూరల్(కౌకుంట్ల), జనవరి 30: కౌకుంట్ల మండల కేంద్రంలో శుక్రవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయం ప్రారంభం కానున్నట్లు అధికారులు తెలిపారు. ఇందుకు సంబం ధించిన ఏర్పాట్లు పూర్తి చేశారు. ప్రస్తుతానికి జీపీ కార్యాలయంలో ఎంపీడీవో కార్యాలయం ఏర్పాటు చేయనున్నారు. కౌకుంట్ల ఎఫ్ఏసీ ఎంపీడీవోగా అడ్డాకుల మండల సూపరింటెం డెంట్ శివప్రసాద్ బాధ్యతలు తీసుకుం టారని, ప్రారం భానికి ఎమ్మెల్యే జీఎమ్మార్ ముఖ్య అతిథిగా హాజరు కానున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా కౌకుంట్ల మండల పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెం ట్‌లు, ప్రజాప్రతినిధులు ఎంపీడీవోను మర్యాద పుర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

స్వాతంత్ర్యోద్యమంలో గాంధీ ముఖ్యపాత్ర

మహబూ బ్‌నగర్, జనవరి 30: భారతదేశ స్వాతంత్ర్య ఉద్యమంలో మహాత్మాగాంధీ పాత్ర ముఖ్యమైనదని మహబూ బ్‌నగర్ జనరల్ దవా ఖాన సూపరింటెండెంట్ సంప త్ కుమార్ సింగ్ అన్నారు. గురువారం జిల్లా దవాఖానలో గాంధీ వర్ధంతిని పురస్కరిం చుకొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివా ళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డారు. కార్యక్రమంలో దవాఖాన డిప్యూటీ సూపరింటెండెంట్ సునీల్, ఈఎన్‌టీ వైద్యుడు శ్రీకాంత్, ఏడీ, హెల్త్ సూపర్ వైజర్ వెంకటేశ్, సిబ్బంది పాల్గొన్నారు.

గాంధీ ఆశయ సాధనకు కృషి చేయాలి

దేవరకద్ర, జనవరి 30: మహాత్మగాంధీ ఆశయ సాధనకు సమాజంలోని ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆర్యవైశ్యం సంఘం నాయకులు అన్నారు. గురువారం గాంధీ వర్ధంతి సందర్భంగా ఎంపీడీవో కార్యాలయం దగ్గర విగ్రహానికి పూల మాల వేసి నివా ళులర్పించారు. కార్యక్రమంలో చంద్రయ్యశెట్టి, శ్రీనివాసులు, మంజుల, హరికాంత్, వెంకట్రా ములు, విశ్వనాథ్ తదితరులు ఉన్నారు.

నవాబ్‌పేట మండలంలో..

నవాబ్‌పేట, జనవరి 30: మండల కేంద్రంలోని ప్రభుత్వ దవాఖాన ఆవరణలో వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో గురువారం గాంధీ వర్ధంతి సందర్భంగా వైద్యాధికారులు, సిబ్బంది గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మండల వైద్యాధికారి శ్రావణ్‌కుమార్, సిబ్బంది రాములు, శ్రీనివాస్, శర ళింగం, రాఘవేందర్, ఏఎన్ఎంలు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

జనరల్ దవాఖానలో నివాళులర్పిస్తున్న వైద్యసిబ్బంది

రోడ్డు ప్రమాదంలో నలుగురికి గాయాలు

మక్తల్, జనవరి 30: జాతీయ రహదారిపై జరి గిన రోడ్డు ప్రమాదంలో ఇరు వురికి గాయాలైన ఘటన గురువారం మక్తల్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్నది. స్థానికుల కథనం ప్రకారం.. రాయ చూర్ నుంచి హైదరాబాద్ వెళ్లున్న కారు హైదరాబాద్ వైపు నుంచి మక్తల్ వైపు వస్తున్న మరో కారు ఎదురెదురుగా ఢీ కొన్న ఘటనలో ఇద్దరికి గాయాల య్యాయి. అలాగే మాగ నూరు మండలం గురురావ్ లింగంపల్లికి చెందిన ఆంజనేయులు, బాబయ్య వ్యక్తిగత పనినిమిత్తం మక్తల్‌కు వచ్చి పని ముగిం